ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం: 32.0 కనిష్ఠం: 19.0
ANDHRAJYOTHY
5



నాగర్‌కర్నూల్
జిల్లా వార్తలు
గురువారం 29 ఫిబ్రవరి 2024

లెక్క తేలింది



గృహజ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంతో జడ్చర్లలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

- ఉమ్మడి జిల్లాలో 3.79 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులు
- 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుతున్న వారు 7.06 లక్షలు
- అర్హత ఉన్నా.. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని పలువురు
- ప్రక్రియ నిరంతరం కావడంతో లబ్ధిదారులు పెరిగే అవకాశం
- ఉచిత విద్యుత్ లబ్ధిదారులు తెలియాలంటే ఫిబ్రవరి బిల్లులు ఇచ్చే వరకు ఆగాల్సిందే..

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీ పథకాలకు పచ్చజెండా ఊపింది. సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సచివాలయంలో ఉచిత విద్యుత్, సబ్సిడీ సిలిండర్ల పథకాలను ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే ప్రజాపాలన కార్యక్రమం కింద దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. వాటిని పరిశీలించి, పథకాల వారీగా విభజించారు. అన్ని పథకాల అమలుకు తెల్ల రేషన్‌కార్డును ప్రభుత్వం ప్రామాణికంగా నిర్ణయించింది. చాలామంది అర్హత ఉండి కూడా.. రేషన్‌కార్డు లేని కారణంగా ఈ పథకాల కోసం నిర్దేశించిన బాక్సుల్లో టిక్ చేయలేదు. దీంతో జిల్లాలో అర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ లబ్ధిదారుల సంఖ్య తక్కువగా నమోదైంది. అయితే ప్రజాపాలన దరఖాస్తుల్లోనే కొత్త రేషన్‌కార్డులు కావాలనుకున్న వారికీ కాలమ్ పెట్టగా, చాలామంది వాటికోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం కొత్త రేషన్‌కార్డుల జారీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడం, త్వరలో పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండటంతో కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ చేపట్టడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. వాస్తవానికి రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరగాల్సి ఉన్నప్పటికీ.. గత ప్రభుత్వం 2014 నుంచి కొత్త కార్డుల జారీ ప్రక్రియను నిలిపేసింది. మధ్యలో కొంతమందికి ఇచ్చినా.. అవి అంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే అందజేసింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో లక్షల సంఖ్యలో ఉచిత విద్యుత్, సబ్సిడీ పథకాలకు అర్హులు ఉన్నప్పటికీ.. వారికి రేషన్ కార్డులు దక్కకపోవడంతో ప్రస్తుత పథకాల్లో వారికి లబ్ధి చేకూరడం లేదు. కొత్త ప్రభుత్వం రేషన్ కార్డులను జారీ చేస్తామని చెప్పగా.. అవి వస్తే గానీ ఈ పథకాల లబ్ధి చేకూరే అవకాశం లేదు. అయితే ప్రజాపాలన దరఖాస్తులు చేసుకోవడం నిరంతర ప్రక్రియ కాగా.. ఇటీవల ప్రభుత్వం విధించిన గడువులోపు దరఖాస్తు చేసుకోని వారు ఎంపీడీవో లేదా మునిసిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. అలా దరఖాస్తు చేసిన వారి వివరాలను ప్రతినెలా పరిశీలన చేసి.. వారిని పథకంలో లబ్ధిదారులుగా చేర్చనున్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గృహజ్యోతి లబ్ధిదారులు ఇలా..


జిల్లా	మొత్తం సిలిండర్లు	లబ్ధిదారుల సంఖ్య
మహబూబ్‌నగర్	3,41,202	85,979
వనపర్తి	11,9,158	62,824
నాగర్‌కర్నూలు	20,4,510	95,230
జోగుళాంబ గద్వాల	1,17,467	80,923
నారాయణపేట	1,14,937	54,919

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులు

జిల్లా	వినియోగదారుల సంఖ్య
మహబూబ్‌నగర్	232186
నారాయణపేట	100000
జోగుళాంబ గద్వాల	118252
వనపర్తి	121341
నాగర్‌కర్నూలు	134561

సబ్సిడీ సిలిండర్ లబ్ధిదారులు 3.79 లక్షలు..

ఉమ్మడి పాలమూరులో ఐదు జిల్లాలు ఉండగా.. 8.97 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. తెల్ల రేషన్‌కార్డులు 9.14 లక్షలు ఉన్నాయి. వీటిల్లో చాలామంది సబ్సిడీ సిలిండర్ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే దరఖాస్తులను స్వీకరించిన అధికారులు రేషన్ కార్డును ప్రామాణికం చేసుకోవడంతో పాటు అనేక ఇతర అంశాలను పరిశీలించిన తర్వాత దాదాపు 3.79 లక్షల మందిని అర్హులుగా తేల్చారు. అయితే ఇక్కడ కూడా రేషన్‌కార్డులు కలిగి ఉండి.. దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. చాలామందికి సిలిండర్ పథకం అమలు కావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దరఖాస్తుల వడపోత ప్రక్రియ ఇంకా కొనసాగుతుండటంతో.. లబ్ధిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అలాగే కొత్త రేషన్‌కార్డులు రాని కారణంగా ఈ పథకంలో చాలామంది అర్హత కోల్పోతున్నారని చెప్పొచ్చు. ఉదాహరణకు 2014కు ముందు జాయింట్ ఫ్యామిలీగా ఉన్నవారు విడిపోవడం, వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక కార్డులు రాకపోవడం, అలాగే తర్వాత అర్హత సాధించి దరఖాస్తు చేసుకున్నా.. కార్డులు రాకపోవడంతో చాలామంది అర్హత కోల్పోయారు. గతంలో జాయింట్ ఫ్యామిలీ లేదా వివాహం చేసుకున్నవారికి కొత్త కార్డులు రాకపోయినప్పటికీ.. ఉమ్మడిగా ఉన్న కార్డుల నెంబర్లు, జిరాక్స్‌లు పెట్టి చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ అలా దరఖాస్తు చేసుకుంటే రేషన్ కార్డుల్లో హెడ్ ఆఫ్ ఫ్యామిలీ ఎవరు ఉంటారో వారికే ఈ సబ్సిడీ సిలిండర్ పథకం లబ్ధి చేకూరనుంది. అందులో పేర్లు ఉండి.. తర్వాత వేరుపడి అవే కార్డులతో దరఖాస్తు చేసుకున్న వారికి లబ్ధి చేకూరదు.



ఉచిత విద్యుత్‌కూ రేషన్‌కార్డే ప్రామాణికం..

ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారు 8.46 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిల్లో ఇప్పటివరకు లబ్ధిదారుల సంఖ్యను ప్రభుత్వం గుర్తించ లేదు. ఇప్పుడు పథకం ప్రారంభించగా.. మార్చి నెల బిల్లుల వసూలు సమయంలో ప్రభుత్వం లబ్ధి పొందిన వారికి జీరో బిల్లులు ఇవ్వనుంది. ఫిబ్రవరి నెలలో 200 యూనిట్లలోపు విద్యుత్ వాడి.. వారు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని ఉండి, రేషన్‌కార్డు ఉన్నట్లయితే వారికి జీరో బిల్లును ఇస్తారు. అప్పుడే ఈ పథకం కింద కచ్చితమైన లబ్ధిదారుల సంఖ్య తెలియనుంది. ప్రస్తుతం ఉమ్మడి పాలమూరు జిల్లాలో 7.06 లక్షల మంది జనవరి నెల వరకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారు ఉన్నారు. ప్రజా పాలనలో మాత్రం ఇంతకంటే ఎక్కువగానే దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ కూడా ఉమ్మడి రేషన్‌కార్డులు ఉన్నవారు దరఖాస్తు చేయడం వల్లనే ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు స్పష్టమవుతోంది. ఈ పథకం కింద గృహజ్యోతి కంటే ఎక్కువ భారం ప్రభుత్వంపై పడనుంది. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాలో 232186 మంది వినియోగదారులు ప్రతీ నెలా 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్‌ను వాడుతున్నారు. వీరు ప్రతీనెలా రూ. 5.53 కోట్ల మేర చార్జీలు చెల్లిస్తున్నారు. వాటన్నింటినీ ఈ పథకంలో మాఫీ చేయాల్సిన అవసరం ఉంటుంది. జీరో బిల్లులు ఇస్తే కానీ ఏ జిల్లాకు ప్రభుత్వంపై ఎంత భారం పడుతుందనే విషయంలో స్పష్టత రాదు.





మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కేంద్రం వద్దకు పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థినులు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,586 మంది గైర్హాజరు
- తొలి రోజు ప్రశాంతం
- నిమిషం ఆలస్యంగా రావడంతో జోగుళాంబ గద్వాల జిల్లాలో ముగ్గురికి అనుమతి నిరాకరణ

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఫిబ్రవరి 28: ఇంటర్ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు లాంగ్వేజ్ పరీక్ష తెలుగు, హిందీ, సంస్కృతం, అరబిక్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 3,4,460 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 3,2,874 మంది విద్యార్థులు హాజరయ్యారు. 1,586 మంది గైర్హాజరు అయ్యారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించరనే నిబంధన ఉండటంతో విద్యార్థులు అరగంట నుంచి గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. తొలి రోజు కావడంతో వారి వెంట తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రావడంతో కేంద్రాలు సందడిగా కనిపించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 33 కేంద్రాలను ఏర్పాటు చేశారు. నారాయణపేట జిల్లాలో 16, జోగుళాంబ గద్వాల జిల్లాలో 14, వనపర్తి జిల్లాలో 13, నాగర్‌కర్నూల్ జిల్లాలో 32 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, బందోబస్తు నిర్వహించారు. కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కొనసాగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.



నాగర్‌కర్నూల్‌లో ఇంటర్ పరీక్షలను పర్యవేక్షిస్తున్న నోడల్ అధికారి వెంకటరమణ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు హాజరైన, గైర్హాజరైన విద్యార్థులు..

జిల్లా	హాజరు కావాల్సిన వారు	హాజరు	గైర్హాజరు
మహబూబ్‌నగర్	11,467	11,040	427
నాగర్‌కర్నూల్	7,288	6,854	434
వనపర్తి	6,940	6,627	313
జోగుళాంబ గద్వాల	4,195	3,991	204
నారాయణపేట	4,570	4,362	208

నిముషం ఆలస్యంతో అనుమతి నిరాకరణ

మానవపాడు: జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జీవీ దర్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రానికి ముగ్గురు విద్యార్థులు నిముషం ఆలస్యంగా రావడంతో అధికారులు వారిని లోపలికి అనుమతించ లేదు. అప్పటికే కళాశాల గేటుకు తాళం వేశారు. లోపలికి అనుమతించాలని విద్యార్థులు కంటతడి పెట్టారు. నిబంధనల ప్రకారం అనుమతించేది లేదని ఎస్ఐ చంద్రకాంత్ చెప్పడంతో వెనుదిరిగారు.

ఎంసీహెచ్ కిట్ల కొరత



జోగుళాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో కిట్ల కోసం వేచి ఉన్న గర్భిణులు, బాలింతలు(ఫైల్)

- 25 రోజులుగా అందని ఎస్‌సీహెచ్, న్యూట్రిషన్ కిట్లు
- ప్రభుత్వ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- మూడేళ్లుగా జమకాని నగదు ప్రోత్సాహకం

గద్వాల న్యూటౌన్, ఫిబ్రవరి 28: జోగుళాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాతా శిశు ఆరోగ్య(ఎంసీహెచ్) కిట్ల కొరత ఏర్పడింది. ఈ కిట్ల కోసం బాలింతలు రోజూ ఆస్పత్రికి వచ్చి వెళ్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు గత రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్ పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దాంతోపాటు నగదు ప్రోత్సాహకం కూడా ఇచ్చేవారు. ఈ పథకం ప్రవేశపెట్టాక ఆస్పత్రుల్లో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే జిల్లాలో 25 రోజులుగా కిట్ల కొరత నెలకొనగా.. గర్భిణులు, బాలింతలకు మూడేళ్లుగా నగదు ప్రోత్సాహకం అందడం లేదు. జిల్లా వ్యాప్తంగా రూ. 21,43,32,000 బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పథకాలను అమలు చేయకపోవడంతో గర్భిణులు కాన్పుల కోసం ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

నాలుగు విడతలుగా..

కేసీఆర్ కిట్ పథకం కింద యాంటినెంటల్ చెకప్ పూర్తయిన తర్వాత నగదు మొత్తాన్ని విడతల వారిగా జమ చేసేవారు. గర్భిణులకు మొదటి విడతగా 3,000, రెండో విడతగా ప్రసవం తర్వాత పాప పుడితే రూ.5,000, బాబు పుడితే రూ.4,000, మూడో విడతగా రూ.2,000, నాల్గో విడత రూ.2,000 ఇచ్చేవారు. ఇలా మొత్తంగా ఆడబిడ్డ పుడితే రూ.13,000, మగబిడ్డ పుడితే రూ.12,000 ఇవ్వాల్సి ఉండగా మూడేళ్లుగా అందడం లేదు.

నగదు ప్రోత్సాహకం పెండింగ్‌లు ఇలా..

ఇన్‌స్టాల్‌మెంట్	మెంబర్స్	అమౌంట్
1. మొదటి విడత(ఏఎన్‌సీ)	17,997	5,39,91,000
2. రెండవ విడత (డెలివరి)	12,828	5,77,26,000
3. మూడవ విడత(3.1/2 ఇమ్యూనైజేషన్)	21,309	4,26,18,000
4. నాల్గవ విడత(9వ ఇమ్యూనైజేషన్)	19,999	5,99,97,000
మొత్తం	72,133	21,43,32,000

16 రకాల వస్తువులు

పోషకాహర లోపం, రక్తహీనత నుంచి కాపాడేందుకు ప్రసవాంతరం బాలింతలకు 16 రకాల వస్తువులతో కూడిన ఎంసీహెచ్ కిట్లు, గర్భిణులకు పౌష్టికాహార కిట్లు ఇచ్చేవారు. జిల్లాలో రోజూ 30 మంది బాలింతలకు, 200 మంది గర్భిణులకు ఈ కిట్లను పంపిణీ చేసేవారు. 25 రోజులుగా ఈ కిట్ల కొరత ఏర్పడింది. ఇవి వస్తాయో.. రావో తెలియని పరిస్థితి నెలకొంది.

కిట్స్ కొరతను నివారించేందుకు కృషి



జోగుళాంబ గద్వాల జిల్లాలో కొన్ని చోట్ల ఆరోగ్య కిట్ల కొరత ఉంది. ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి, కొరత ఉన్న చోట ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రభుత్వం నుంచి ఈ కిట్స్‌ను నిలిపివేయాలని మాకు ఎలాంటి సమాచారం లేదు. కిట్ల కొరతను లేకుండా చూస్తాం.
- డాక్టర్ శశికళ, డీఎంహెచ్‌వో గద్వాల

కొత్త సర్కారు కరుణిస్తుందో..

ఈ పథకంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో చర్చ జరిపినప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం గత పథకాలను కొనసాగిస్తుందా? లేదంటే మార్పులు చేర్పులు చేస్తుందా? అదీ కాకుంటే రద్దు చేస్తుందా? అనేది తేలాల్సి ఉంది.

బీజేపీలోకి ఎంపీ రాములు

- నేడు పార్టీ పెద్దల సమక్షంలో చేరిక
- నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ ఆయనకే?
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా గువ్వల బాలరాజుకు లైన్ క్లియర్



పి.రాములు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లాలో సుదీర్ఘకాలం పాటు ప్రజాప్రతినిధిగా కొనసాగిన ఎంపీ పోతుగంటి రాములు ఎట్టకేలకు భారతీయ జనతా పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. భారత రాష్ట్ర సమితి పట్ల తనకు అభిమానం ఉన్నప్పటికీ స్థానిక నాయకుల వ్యవహార శైలి, అధిష్ఠానం తన వాదనను పరిగణనలోకి తీసుకోకపోవడం పట్ల విస్మయం చెంది తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాములు తన అనుచరుల వద్ద చెప్పినట్లు తెలుస్తోంది. తనయుడు భరత్‌ప్రసాద్‌కు జడ్పీ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉన్నా.. గువ్వల బాలరాజుతో సహ అప్పటి ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కుట్రపూరితంగా వ్యవహరించారని రాములు పలు సందర్భాల్లో మీడియా ముందు బహిరంగంగా వ్యాఖ్యనించారు. రాజకీయాల నుంచి తాను రిటైర్మెంట్ తీసుకుంటానని, తన కుమారుడు భరత్‌ప్రసాద్‌కు నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆయన గులాబీబాస్‌కు తెలియజేశారు. రాములు వాదనను వినే పరిస్థితి దేవుడెరుగు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోవడంతో కినుక చెందిన ఆయన కారు దిగాలని నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎంపీ రాములును పార్టీలో చేర్చుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందని భావించిన బీజేపీ అధిష్ఠానం వారం రోజుల్లో వేగంగా పావులు కదిపింది. అందులో భాగంగానే రాములు నేడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నారు. రేపు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో రాములుకు నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ ఇచ్చేలా అధిష్ఠానం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

- జోగుళాంబ గద్వాల జిల్లా నెట్టెంపాడు గ్రామంలో ఘటన



తిప్పన్న (ఫైల్)

ధరూరు, ఫిబ్రవరి 28 : విద్యుదాఘాతంలో ఓ రైతు మృతి చెందాడు. జోగుళాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండలంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నెట్టెంపాడు గ్రామానికి చెందిన రైతు తిప్పన్న (30) బుధవారం ఉదయం పంటకు నీరు వదిలేందుకు పొలానికి వెళ్లాడు. మోటారు వద్ద విద్యుత్ తీగ తెగి పడి ఉండటాన్ని గమనించి, స్విచ్ వద్ద సరిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన చుట్టుపక్కల పొలాల రైతులు పోలీసులకు సమాచారం అందించారు. ధరూరు ఎస్ఐ విజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. తిప్పన్నకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

తాళం వేసిన ఇంటికి కన్నం

- రూ.2.20 లక్షల నగదు, తొమ్మిదిన్నర కిలోల వెండి అపహరణ



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 28 : నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన మిడిదొడ్డి బుచ్చయ్య ఇంటికి ఖన్నం వేసి రూ. 2లక్షల 20వేలు, తొమ్మిదిన్నర కిలోల వెండి అపహరించుకు వెళ్లిన సంఘటన బుధవారం చోటుచేసుకున్నది. బాధిత కుటుంబ సభ్యులంతా హైదరాబాద్‌లో తమ బంధువుల పెళ్లికి వెళ్లడంతో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. తాళం వేసిన ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని కాలనీవాసులు గుర్తించి బుచ్చయ్యకు సమాచారమందించి వెళ్లి చూడగా వస్తువులంతా చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఈ సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. సంఘటనా స్థలాన్ని సీఐ కనకయ్య, ఎస్ఐ గోవర్ధన్‌లు పరిశీలించారు. క్లూస్ టీమ్ సిబ్బందితో వేలిముద్రలను సేకరించారు. పూజ గదిలో దేవుని వెండి వస్తువులు దాదాపు తొమ్మిదిన్నర కేజీలు అపహరించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీరువాలో ఉన్న రూ. 2లక్షల 20వేల నగదును కూడా ఎత్తుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అన్నపూర్ణగా మారనున్న ఊట్కూర్

- ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి



మాట్లాడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

ఊట్కూర్, ఫిబ్రవరి 28: కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం ద్వారా ఊట్కూర్ మండలం అన్నపూర్ణగా మారుతుందని, ఈ పథకం కింద 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. జిల్లా సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఊట్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచి పెడుతుందన్నారు. ఆ పార్టీ మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. బీజేపీ గజ దొంగల పార్టీ అని అన్నారు. వెనుకబడిన నారాయణపేట జిల్లాను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందన్నారు. మఖ్తల్ నుంచి నారాయణపేట వరకు ఉన్న రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా మారుస్తామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి మాట్లాడుతూ గతంలో తాము చెప్పినట్టుగానే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం శంకుస్థాపన చేసుకుని, నిధులు కేటాయించుకున్నామన్నారు. పథకం నుంచి ఊట్కూర్ మండలంలోని భూములకే అధిక శాతం నీళ్లు వస్తాయన్నారు. భవిష్యత్‌లో అంచున ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి పని కోసం కూలీలు ఇక్కడికి వస్తారన్నారు. ఈ సందర్భంగా ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శివరామరాజు, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు హన్మంతుతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వెయ్యి మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వారికి వంశీచంద్‌రెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బాలకిష్టరెడ్డి, గోపాల్‌రెడ్డి, కొళ్ల వెంకటేష్, లక్ష్మారెడ్డి, ఊట్కూర్ మాజీ జడ్పీటీసీ మణెమ్మ, బస్వరాజ్‌గౌడ్, కృష్ణార్జున్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విజ్ఞేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

పాలమూరు, ఫిబ్రవరి 28 : సెల్ ఫోన్‌ల సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని హెల్పే జ్ ఇండియా సంస్థ అధికారి శ్యాంకుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆర్‌టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సెల్‌ఫోన్‌లోని ఇంటర్‌నెట్ ద్వారా జరిగే వ్యక్తిగత, ఆర్థిక, భద్రతా పరమైన మోసాలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు ఎ.రాజసింహుడు, నారాయణ, జీబి పాల్, చంద్రశేఖర్, అబ్దుల్ కరీం, బి.హెచ్ కుమార్; లలిత, భీమమ్మ, నాగభూషణం, బుచ్చన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

వేర్వేరు రైలు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 : రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్న యువకుడి శరీరం రెండు ముక్కలైంది. ఆ దృశ్యం చూసిన కన్నవాళ్లు, బంధువులు తల్లడిల్లారు. మండలంలోని బొక్కలోనిపల్లికి చెందిన దేవేందర్(21) అనే యువకుడు బుధవారం రాత్రి పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో రైలుపట్టాలపై పడుకున్నాడు. రైలు శరీరంపై నుంచి వెళ్లడంతో రెండుముక్కలైంది. గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రెండుముక్కలైన దేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని జనరల్ ఆసుపత్రి మార్చ్యూరికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. స్టేషన్ మాస్టర్ ఫిర్యాదుమేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

మదనాపురం, ఫిబ్రవరి 28: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలో చోటు చేసుకుంది. బుధవారం రైల్వే కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు మంగళవారం రాత్రి మండల సమీపంలోని రైల్వే గేటు 90 నెంబర్ వద్ద రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడు గోధుమ రంగు షర్ట్, బూడిద రంగు జీన్స్ పాయింట్ ధరించి ఉన్నాడని, వయస్సు 30 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు మృతదేహం కోసం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని ఆయన కోరారు.

దేవరకద్ర మార్కెట్‌కు పోటెత్తిన ఉల్లి


మార్కెట్‌కు వచ్చిన ఉల్లి

దేవరకద్ర, ఫిబ్రవరి 28 : మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు పండించిన ఉల్లిపంటను విక్రయించేందుకు బుధవారం వ్యవసాయ మార్కెట్‌యార్డుకు తీసుకొచ్చారు. ఉల్లి ధరలు రోజు రోజుకు తగ్గుముఖం పడుతున్నాయి. వ్యాపారస్తులు నిర్వహించిన వేలంలో గరిష్ఠంగా రూ. 1530, కనిష్ఠంగా రూ. 1000 ధర పలికినట్లు మార్కెట్ సెక్రటరి ఎల్లయ్య తెలిపారు. వ్యాపారులు, కొనుగోలుదారులు ఉల్లిని కొనుగోలు చేశారు. సీజన్ కావడంతో మార్కెట్‌కు ఉల్లిపంట పెద్ద మొత్తంలో మార్కెట్‌కు వస్తుందన్నారు. మార్కెట్‌కు వచ్చిన ఉల్లిలో తెల్లగా, నాణ్యంగా ఉన్న వాటికి కొంత వరకు డిమాండ్ ఉండగా ఇక ఎర్ర ఉల్లిని కొనేవారు కరువయ్యారు. వ్యాపారులు, చిరు వ్యాపారులు ఎక్కువగా ఎర్ర ఉల్లిని కొనుగోలు చేశారు. మార్కెట్‌కు 462 క్వింటాళ్ల ఉల్లి అమ్మకానికి వచ్చినట్లు తెలిపారు.

● పెరిగిన దిగుమతులు : కర్నూల్-హైదరాబాద్ మార్కెట్‌లకు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వందలాది లారీల ఉల్లి దిగుమతులు వచ్చిన కారణంగా ధరలు పడిపోయాయని వ్యాపారులు అంటున్నారు. బయట నుంచి వచ్చేఉల్లి ధర కన్నా మన మార్కెట్‌లో రూ.200 నుంచి రూ.300 వరకు ఎక్కువగా ఉన్నాయని వ్యాపారులు తెలిపారు. ఎక్కువగా ఎర్ర ఉల్లిని పండించిన కారణంగా ధరలు రావడం లేదని అంటున్నారు. తెల్ల ఉల్లికి కొంత వరకు డిమాండ్ ఉంది. దీని వల్ల ధరలు తగ్గుతున్నాయి.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.15,2.30,6.00,9.30

దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,11.15,2.30,6.00

SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00,11.00,2.30,6.00,9.00 | SVC సంగీత 70 - ఆర్.సి.పురం 8.00,11.00,2.30,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 8.00,11.30,2.30 | SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30am | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.45,11.30,2.30,6.30,9.30 | శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీ సాయిరాం - మల్కాజ్‌గిరి 7.45am | BR హైటెక్ - మాదాపూర్ 8.00am
సుష్మ - వనస్థలిపురం 8.00am | భుజంగ 70 - జీడిమెట్ల 7.30am
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am | మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05am | మంత్రామాల్ - అత్తాపూర్ 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25pm
PVR గలేరియా - పంజాగుట్ట 7.25pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.45pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.50pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,7.35
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.35pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 7.30pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.15pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,4.30
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.00,10.40 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.40pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,7.30 | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.25pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.40pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00
మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట 11.15,6.15
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00 | సాయిపూజ ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10am | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.15pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.40pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30pm | సినిమాస్ - బాలానగర్ 11.00am
మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినిమాస్ - చందానగర్ 11.00am
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.45pm
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.15pm
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
PVR ఎస్‌2 - వరంగల్ | తిరుమల - కరీంనగర్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | బృందావన్ - ఆర్మూర్
వెంకటరామా - వరంగల్ | PVR దేవి - నిజామాబాద్ | తార్ 70ఎంఎం - పాల్వంచ | మీరజ్ - రాయచూర్
DM UNIVERSAL STUDIOS THRO 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ | ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్ | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | టివోలి - సికింద్రాబాద్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR బికాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | లక్ష్మీనరసింహ - మియాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ రాధిక - కాప్రా

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | తాక్మూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | రంగ70ఎంఎం - జీడిమెట్ల | నర్తకి 70 ఎ/సి - అల్వాల్ | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
కుమార్ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | వైజయంతి 70 ఎ/సి - నాచారం | ముకుంద్ 70 - మేడ్చల్
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

A NEW ERA BLOCKBUSTER నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం- ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 6.00,9.00 | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 6.30,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 6.30,9.30 | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.30,2.30
తాక్మూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,6.00 | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30,9.30 | శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 6.15,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,6.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,11.55,8.10 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.25,10.25
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,7.30 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.30,7.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,7.30 | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.15,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.40,7.20,10.50 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45,7.15
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,10.50 | ఏషియన్ రాధిక - కాప్రా 10.45,7.15
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,8.00 | ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,7.35
PVR గలేరియా - పంజాగుట్ట 11.05,4.30,11.00 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,4.25,10.30
PVR బికాన్ - హైటెక్‌సిటీ 2.20,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50,10.50
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00,8.00 | సినిమాస్ - బాలానగర్ 1.50,7.50
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.45,8.00 | సినిమాస్ - చందానగర్ 1.50,7.50
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.25,7.20 | లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.45,10.50

మార్చి 2న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి

SVC సంగీత 70 - ఆర్‌సిపురం 11.00,9.00 | SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,9.00 | SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,9.30
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి 8.00am | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.45,6.30,9.30 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.15 | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 8.00am | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - ఉప్పల్ 11.00,9.15 | శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ | సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
సాయిరంగ 70 - మియాపూర్ | SV సినీప్లెక్స్ 70- పటాన్‌చెరు
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ | గణేష్ 70ఎంఎం - శంషాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.30am
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 2.00pm
ఎస్‌2 - వరంగల్ | రంగ 70ఎంఎం - వనపర్తి | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్
తిరందాజ్ - కరీంనగర్ | శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట | వేణు మాల్ - నిజామాబాద్ | శ్రీనివాస - నార్సాపూర్
NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల




PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45 am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.30pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.30pm | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.50pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
PVR ఎస్‌2 ఎ/సి - వరంగల్ | రఘుపతి - నాగర్‌కర్నూలు | తిరుమల 70 - ములుగు | శ్రీనివాస 70ఎంఎం - ఆమంగల్
తిరందాజ్ ఎ/సి - కరీంనగర్ | రంగ 70ఎంఎం - వనపర్తి | సత్యనారాయణ - చందూరు | సత్యలక్ష్మి 70ఎంఎం ఎ/సి - అచ్చంపేట
భవాని ఎ/సి - కొత్తకోట | వివి రామరాజ్ - తిరుమలగిరి | భువనేశ్వరి 70 - ఐజా
ONE MEDIA 7799090708

మార్చి 2న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30,3.00,8.20 | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్ 11.00PM
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.30PM | సినిమాస్ - చందానగర్ 11.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.25PM | INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ 5.00PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30PM | మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.40PM | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.20PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.40PM | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.05PM | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15AM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.50PM | మంత్రామాల్ - అత్తాపూర్ 1.45PM | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట 5.15PM | సుధా - శాలిబండ 4.35PM | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR బికాన్ - హైటెక్‌సిటీ 5.15PM | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55PM | ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 8.05PM | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 2.20PM | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 5.30PM | సినీ ప్లానెట్ - కొంపల్లి | శ్రీ షణ్ముఖ - చింతల్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 2.05PM | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్ 1.30PM | ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30PM | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00PM
PVR ఎస్‌2 70 వరంగల్ | PVR వేణు - నిజామాబాద్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | మీరజ్ సినిమాస్ - రాయచూర్



AMB CINEMAS GACHHIBOWLI
PRASADS MULTIPLEX NTR GARDENS
PVR·INOX SUJANA FORUM PRISTAGE MALL - KPHB | CENTRAL MALL - PANJAGUTTA | GVK ONE - BANJARA HILLS | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA |
Cinepolis MANTRA MALL - ATTAPUR







నాలుగేళ్లకోసారి పండుగ

» ఈ ఏడాది లీప్ సంవత్సరం
» ఫిబ్రవరి 29న పుట్టిన వారికి ప్రత్యేకం

సాధారణంగా ఎవరైనా ఏడాదికోసారి పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటారు. కానీ ఫిబ్రవరి 29న పుట్టిన వారికి మాత్రం ప్రతీ సంవత్సరం సంబురాలు చేసుకునే అవకాశం లేదు. ఎందుకంటే నాలుగేళ్లకోసారి మాత్రమే ఫిబ్రవరిలో 29 రోజులుంటాయి. ఆ సంవత్సరాన్ని లీప్ సంవత్సరం అంటారు. ఈ ఏడాది లీప్ సంవత్సరం కాబట్టి, ఈ నెల 29వ తేదీ వారందరికీ ఎంతో ప్రత్యేకం. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 29న జన్మించిన కొందరిని, లీప్ సంవత్సరం రోజు పెళ్లి చేసుకోబోయే యువతీ యువకుడిని 'ఆంధ్రజ్యోతి' పలుకరించింది. వారితో, వారి తల్లిదండ్రులతో మాట్లాడి స్పందన తెలుసుకున్నది. ఆ వివరాలు మీ కోసం...

- అలంపూర్ చౌరస్తా/గద్వాల న్యూటౌన్/అచ్చంపేట/గోపాల్‌పేట/వనపర్తి రాజీవ్ చౌరస్తా/అమరచింత

మొదటి పుట్టిన రోజు



మాకు ఇరువురు పిల్లలు. మొదటి సంతానం కూతురైతే, రెండవ సంతానం లిథిన్సర్. 2020 ఫిబ్రవరి 29న జన్మించారు. తిరిగి నాలుగేళ్ల తర్వాత మాబాబు పుట్టిన రోజును జరుపుకుంటున్నాం. నాలుగేళ్ల తర్వాత జరుపుకోవడం ఒక ప్రత్యేకత అనిపిస్తుంది. దానికి తగ్గట్టుగా ఏర్పాట్లను చేసుకుంటున్నాం.

- మల్లేష్, అంజలి రాకొండ గ్రామం

ఒక ప్రత్యేకత



'ప్రతీ సంవత్సరం స్నేహితులు చేసుకుంటుంటే కొంత మనసులో తెలియని బాధ ఉన్నా.. మా పుట్టిన రోజుకు ఒక గుర్తింపు ఉంది కదా అని ఎంతో సంతోషం కలుగుతుంది' అని నాగర్‌కర్నూల్ జిల్లా చందాపూర్‌కు చెందిన జితేందర్‌రెడ్డి అన్నారు. అయినా తన పుట్టిన రోజుకు ఒక ప్రత్యేకం ఉండడం అరుదైన విషయమన్నారు. నాలుగేళ్లకోసారి వచ్చే పుట్టిన రోజు కాబట్టి ఘనంగా చేసుకుంటానని ఆయన తెలిపారు.

- జితేందర్ రెడ్డి, చందాపూర్



లీప్ సంవత్సరం రోజు బుధవారం పెళ్లి చేసుకోనున్న గోపాల్‌పేటకు చెందిన యువతీ యువకులు

లీప్ సంవత్సరం రోజు ఒక్కటవబోతున్నాం..

లీప్ సంవత్సరం రోజు పెళ్లి చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. నాలుగు సంవత్సరాలకు వచ్చే రోజు కాబట్టి మా పెద్దవారిని ఒప్పించి బుధవారం పెళ్లిని పెట్టుకున్నాం. పెళ్లి ఇన్విటేషన్ ఇస్తున్నప్పుడు బంధువులు, ఫ్రెండ్స్ అవాక్కయ్యారు. ఒక్కటైన మా నూతన జంట నిత్యం ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను.

ఈ రోజు నాకు ప్రత్యేకం



'నాలుగేళ్లకోసారి వచ్చే పుట్టిన రోజు నాకు ఎంతో ప్రత్యేకం' అని జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జిల్లేడుదిన్నె గ్రామానికి చెందిన స్వర్ణ కుమారి తెలిపింది. గ్రామానికి చెందిన పవన్ కల్యాణ్, బేబీ దంపతుల కుమార్తె స్వర్ణకుమారి 2012, ఫిబ్రవరి 29న జన్మించింది. ఐదో తరగతి చదువుతున్న తమ కుమార్తెను పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తండ్రి చెప్పారు.

నాలుగేళ్ల కొకసారి వేడుకలు



లీప్ సంవత్సరం రోజు పుట్టడం ఆనందంగా ఉందని జోగుళాంబ గద్వాల జిల్లా, గద్వాల మండల పరిధిలోని చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన టి.రాముడు, టి.సత్యమ్మ దంపతుల కుమార్తె టి.ప్రవళ్లిక 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఆమె 2008, ఫిబ్రవరి 29న జన్మించింది. ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం కావడంతో వనపర్తిలోని కళాశాలలో ఉందని, అక్కడికి వెళ్లి వేడుకలు నిర్వహిస్తామని తండ్రి తెలిపారు.

అదృష్టంగా భావిస్తాను



వనపర్తి జిల్లా అమరచింతకు చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు అయూబ్‌ఖాన్ లీప్ సంవత్సరం రోజు జన్మించారు. ఆయన మాట్లాడుతూ లీప్ సంవత్సరంలో నేను జన్మించడం అదృష్టంగా భావిస్తానన్నారు. ఈ రోజు చాలా సందడిగా ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే స్నేహితులు, శ్రేయోభిలాషుల మధ్య నా పుట్టిన రోజు వేడుక జరుగుతుందని, ఈ దినం కోసం ఎదురు చూస్తానని అన్నారు.

ఆనందంగా ఉంది..



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన అనుశ్రీ, 2012 ఫిబ్రవరి 29న లీప్ సంవత్సరంలో రాధ, గంగాధర్ దంపతులకు జన్మించింది. నాలుగేళ్ల తరువాత ఫిబ్రవరి 29వ తేదీ రావడంతో నేడు పుట్టిన రోజు వేడుక జరుపుకోనుంది. అనుశ్రీ పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్నందుకు ఆనందంగా ఉందని మేనమామ శివ మహారాజ్ తెలిపారు.

మూడు చోట్ల ఎంపీపీలు ఏకగ్రీవం



ఎంపీపీకి ఎంపిక పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారులు



ఎంపీపీ రజితను సన్మానిస్తున్న యన్మన్‌బెట్ల గ్రామస్థులు

అయిజ, ఫిబ్రవరి 28 : అయిజ, కొల్లాపూర్, పెద్దమందడి ఎంపీపీలను బుధవారం ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. అయిజ ఎంపీపీగా ఉప్పల ఎంపీటీసీ సభ్యుడు ప్రహ్లాదరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీపీ దివంగత తిర్మల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో, మండల ఉపాధ్యక్షుడిగా ఉన్న ఎక్లాస్‌పూర్ నాగేశ్వర్‌రెడ్డి ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా సహకార శాఖ అధికారి ప్రసాదరావును ఎన్నికల అధికారిగా నియమించింది. బుధవారం ఎన్నికల అధికారి ప్రసాదరావు, ఎంపీడీవో వెంకటయ్యల సమక్షంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. మండలంలో మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వారిలో తిర్మల్‌రెడ్డి మృతి చెందారు. మిగిలిన 15 మంది ఈ ఎన్నికకు హాజరయ్యారు. ఉప్పల ఎంపీటీసీ సభ్యుడు ప్రహ్లాదరెడ్డిని వెంకటాపూర్ సర్పంచు వేణుగోపాల్ ప్రతిపాదించగా, చిన్నతాండ్రపాడు ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మన్న బలపరచారు. పోటీలో ఎవరూ లేకపోవటంతో అధికారులు ప్రహ్లాదరెడ్డిని ఎంపీపీగా ప్రకటించి ధ్రువపత్రాన్ని అందించారు. ఎన్నికల అనంతరం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు అక్కడికి చేరుకొని, ఎంపీపీ ప్రహ్లాదరెడ్డిని, ఎంపీటీసీ సభ్యులను అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీపీ

గద్వాల న్యూటౌన్ : అయిజ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీపీ ఉప్పల ప్రహ్లాదరావు బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో ఎంపీపీని సత్కరించారు.

కొల్లాపూర్ ఎంపీపీగా రజిత

కొల్లాపూర్: రాష్ట్ర వ్యాప్తంగా ఇన్‌చార్జ్ ఎంపీపీలు ఉన్న చోట ఎంపీపీల నియామకానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో బుధవారం కొల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక జిల్లా ఉప ముఖ్య కార్య నిర్వాహణ అధికారి ఎస్.గోపాల్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ ఎన్నికలో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని యన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ ఎంపీటీసీ రజితను కొల్లాపూర్ ఎంపీపీగా మండల ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎస్.గోపాల్‌నాయక్ రజితకు నియామక పత్రాన్ని అందజేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఆమెను మండల ఎంపీటీసీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, యన్మన్‌బెట్ల గ్రామస్థులు శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, మండల ఎంపీటీసీ సభ్యులకు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో ఎం.పట్టాభిరామారావు, పర్యవేక్షకులు ఎం.శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు శంకర్‌నాయక్, గనమోని వరలక్ష్మి, కొండ్ర బుచ్చయ్య, పాత్లావత్ పాండు, ఎస్.నాగేంద్రమ్మ, కో ఆప్షన్ సభ్యులు హరున్‌పాష, బీఆర్‌ఎస్ నాయకులు సురేందర్‌రావు, కట్ట శ్రీనివాసులు, ధర్మయ్య పాల్గొన్నారు.

పెద్దమందడి ఎంపీపీగా రఘుప్రసాద్

పెద్దమందడి: పెద్దమందడి మండల పరిషత్ అధ్యక్షుడిగా రఘుప్రసాద్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికలు నిర్వహించారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో చిన్నమందడి ఎంపీటీసీసభ్యుడి తూడి మేఘారెడ్డి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. వైస్ ఎంపీపీ రఘుప్రసాద్ కొన్ని రోజుల పాటు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీటీసీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి ఎంపీపీ ఎన్నికలు నిర్వహించగా రఘు ప్రసాద్ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

మహిళ అదృశ్యం

మహమ్మదాబాద్, ఫిబ్రవరి 28 : ఇంట్లో గొడవపడి ఈ నెల 26 ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకపోవడంతో భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు బుధవారం పోలీసులు తెలిపారు మండ పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన వడ్డె అంజిలమ్మ (34) ఇంట్లో ఉన్న గొడవలతో ఇంటినుంచి వెళ్లిపోయిందని, రెండు రోజులుగా బంధువులు ఇళ్లల్లో వెతికినా కనిపించకపోవడంతో భర్తరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇద్దరికి రిమాండ్

మహమ్మదాబాద్, ఫిబ్రవరి 28 : వేర్వేరు కేసుల్లో ఉండి కోర్టుకు హాజరు కాని ఇద్దరు వ్యక్తులను బుధవారం అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు మహమ్మదాబాద్ ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ ఇద్దరు వ్యక్తులను కోర్టు ఆదేశాల ప్రకారం అరెస్టు చేసి కోర్టుముందు హాజరు పరిచి, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

భూత్పూర్, ఫ్రిబవరి 28: అతివేగంతో అదుపుతప్పిన కారు చెట్టును ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన బుధవారం నాగకర్నూల్ రోడ్డుపై భూత్పూర్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్‌కు చెందిన వ్యక్తులు మల్లు సజ్జన్, హనుమంతు, మల్లయ్యలు కారులో శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా భూత్పూర్ సమీపంలోని గోప్లాపూర్ దగ్గర వీరు ప్రయాణిస్తున్న కారు అతి వేగంగా అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న కర్ణాటక రాష్ట్రంలో బీజాపూర్ జిల్లాలో ఐఆర్బీ, పీఎస్‌ఐగా పని చేస్తున్న పోలీస్ అధికారి సజ్జన్(50) కారులోనే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు కారు డ్రైవర్ హనుమంతు, మల్లయ్యకు తీవ్రగాయాలయ్యాయి. మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చ్యూరీకి తరలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గద్వాలలో మరొకరు..

గద్వాల క్రైం: ఆటో, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్ర సమీపంలోని రింగ్‌రోడ్డు వద్ద మంగళవారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది. పట్టణ ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారుడు సమద్(46) బైక్‌పై వస్తుండగా, ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొన్నది. ప్రమాదంలో సమద్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో నడుపుతున్న మున్నా అనే వ్యక్తికి గాయాలయ్యాయి. అతడిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతర మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఉప్పునుంతల, ఫిబ్రవరి 28: ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కొంతూరు మల్లయ్య(38) ఇంట్లో ఎవరూలేని సమయంలో మధ్యాహ్నం ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతునికి భార్య మైబమ్మతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సివుంది.

క్షుద్ర పూజలు చేసిన ఇద్దరి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 28 : నాగర్‌కర్నూల్ బస్టాండ్ కూడలిలో పూల దుకాణం ముందు క్షుద్ర పూజలు చేసిన ఇద్దరు వ్యక్తులను గుర్తించి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. టెంకాయ, నిమ్మకాయలు వంటి వస్తువులు అక్కడ పడేయడంతో బాధితుడు ఖాదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, మోయిన్, లింగాలకు చెందిన వినాయక్‌లను సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ సంఘటనపై ఇద్దరిని అరెస్టు చేసి విచారించగా, నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీకి చెందిన ఖాజాఖాన్ తన మాట వినడం లేదని చెప్పి తమతో క్షుద్ర పూజలు చేయించినట్లు వారు తెలిపారు. ఈ సంఘటనపై వీరిద్దరితో పాటు ఖాజాఖాన్ పై కూడా కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. కౌన్సిలర్ ఖాజాఖాన్ పరారీలో ఉన్నాడని అతన్ని కూడా అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. సీఐ కనకయ్య, ఎస్‌ఐ గోవర్ధన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అలిగి ఇల్లు వదిలిన బాలుడు

» గద్వాల రైల్వే స్టేషన్‌లో గుర్తింపు
» బాలరక్షాభవన్‌లో అప్పగించిన డీసీపీవో

గద్వాల క్రైం, ఫిబ్రవరి 28 : మేనత్త కొట్టిందని ఓ 11 ఏళ్ల బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గద్వాల రైల్వే స్టేషన్‌లో అతడిని గుర్తించినట్లు డీసీపీవో నరసింహ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్నూల్ జిల్లా లింగాపురం గ్రామానికి చెందిన రమాదేవి, చంద్ర దంపతుల కుమారుడు రాజు కర్నూల్‌లో నివసించే మేనత్త మేరి ఇంట్లో ఉంటున్నాడు. ఏదో విషయంపై ఆమె బాలుడిని కొట్టడంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా స్టేషన్‌కు చేరుకొని రైలెక్కి గద్వాలకు చేరుకున్నాడు. స్టేషన్లో తిరుగుతున్న బాలుడిని రైల్వే పోలీసులు గుర్తించి డీసీపీవోకు సమచారం అందించారు. దీంతో ఆయన అక్కడికి చేరుకొని బాలుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ విషయాన్ని కర్నూలు డీసీపీవోకు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బాలరక్షాభవన్‌కు తీసుకెళ్లారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే బాలరక్షాభవన్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రయాణికుల సలహాలు పాటిస్తాం: ఆర్‌ఎం

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 28 : ప్రయాణికులు సూచించిన సలహాలు పాటించి అధికారులతో ఫీల్డ్ విజిట్ చేయించి సాధ్యమైతే పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటామని మహబూబ్‌నగర్ ఆర్టీసీ ఆర్.ఎం. వి.శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్.ఎం. కార్యక్రమానికి 19 మంది ప్రయాణికులు ఫోన్ ద్వారా సలహాలు, సూచనలు ఇచ్చారు. స్థానిక బస్టాండ్‌లో ట్రాఫిక్ రూల్స్ పాటించడం లేదని ఆటోలు ఇష్టం ఉన్నట్లుగా తమ ఆటోలను ఆపుతున్నారని, నారాయణపేట బస్సులు శంషాబాద్‌లో ఆపడంలేదని బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని, షాద్‌నగర్ నుంచి మహబూబ్‌నగర్‌కు బస్సులు నడపాలని, స్థానిక పిస్తా హౌజ్ వద్ద స్టాప్ ఏర్పాటు చేయాలని, మహబూబ్‌నగర్, నవాబ్‌పేట, కొత్తపల్లికి బస్సు ఏర్పాటు చేయాలని, మహబూబ్‌నగర్ నుంచి దేవరకద్రకు ఉదయం, సాయంత్రం బస్సులు నడపాలని, షాద్‌నగర్ నుంచి మహబూ బ్‌నగర్‌కు సాయంత్రం 7.30కు బస్సు ఏర్పాటు చేయాలని, లింగాల, తెల్కపల్లికి పల్లె వెలుగు బస్సును ఏర్పాటు చేయాలని, మహబూ బ్‌నగర్, ఎదిర, దివిటిపల్లికి పల్లెవెలుగు బస్సును నడపాలని, బిజినపల్లి నుంచి జడ్చర్లకు వయా తిమ్మాజిపేట, వట్టెం గుండా పల్లెవెలుగు బస్సును ఏర్పాటు చేయాలని ప్రయాణికులు ఆర్.ఎం.ను కోరారు. వీరితో పాటు పలువురు వివిధ సమస్యలను ఆర్.ఎం. దృష్టికి తీసుకొచ్చారు. ప్రయాణికుల సమస్యలను సావధానంగా విన్న ఆర్.ఎం. విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ప్రయాణికులతో ఫోన్‌లో మాట్లాడుతున్న డీఎం

మానవ పురోగతికి సైన్స్ మూలం

» పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి



మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

పాలమూరు యూనివర్సిటీ, ఫిబ్రవరి 28 : మానవ పురోగతికి సైన్స్ మూలమని పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో కెమిస్ట్రీ ఫర్ ఏ సస్టైనబుల్ ఫీచర్ అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల సెమినార్ ముగిసింది. ఈ సెమినార్ ముగింపునకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మాట్లాడుతూ సైన్స్ పురోగతితోనే మానవ మనుగడ ఉంటుందని అన్నారు. ప్రకృతిని పరిరక్షిస్తూ, సాంకేతిక అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. విద్యార్థులు పరిశోధలనపై దృష్టి సారించి, మానవాళికి ఉపయుక్తమయ్యే పరిశోధనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ ఎన్‌వైఎస్ మూర్తి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ చంద్రకిరణ్, డాక్టర్ బషీర్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య, పీయూ అధికారులు డాక్టర్ కిషోర్, నూర్జహాన్, శివకుమార్, సెమినార్ కన్వీనర్ కె. రామ్మోహన్, పీఆర్వో ఎస్.రవికుమార్, అధ్యాపకులు అయేషా, హస్మిదా, సిద్ధిరామగౌడ్, రూపారాణి, రామరాజు, బేబిలత, దీప్తిరెడ్డి పాల్గొన్నారు.

సారూ.. మా భూమి ఇప్పించండి

» ఓ పేద రైతు దంపతులు

నవాబ్‌పేట, ఫిబ్రవరి 28 : తాము సంతకాలు చేయకున్నా తప్పుడు పద్ధతుల్లో తమ భూమిని కబ్జా చేస్తున్నారని, తనకు రక్షణ కల్పించి, తమకు భూమి దక్కేలా చర్యలు తీసుకోవాలని ఓ రైతు దంపతులు కోరుతున్నారు. మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన బాలస్వామి దంపతులు నవాబ్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో సర్వే నెంబర్ 172లో 4.25 ఎకరాల తమ భూమిలో 3.36 ఎకరాల భూమిని గ్రామంలోని కొందరు పెద్దమనుషులు కలిసి తప్పుడు పద్ధతుల్లో ఇతరులకు విక్రయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ భూమిలో కట్టడాలు చేపడుతుండగా అడ్డుకునేందుకు వెళితే తమను చంపుతామని కబ్జాదారులు బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. తమకు రక్షణ కల్పించి, భూమి తమకు దక్కేలా చూడాలని పోలీసులను కోరారు.

నేడు అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్

జడ్చర్ల, ఫిబ్రవరి 28 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14 బాలుర అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ గురువారం జరుగనున్నాయి. బుధవారం జరిగిన నాకౌట్ మ్యాచ్‌లలో ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 49 పరుగుల తేడాతో రంగారెడ్డి జిల్లా జట్టు విజయం సాధించింది. నల్గొండ, వరంగల్ జిల్లాల జట్ల మధ్య జరిగిన పోరులో వరంగల్ జిల్లా జట్టు, కరీనంగర్, మెదక్ జిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కరీంనగర్ జిల్లా జట్టు గెలిచాయి. హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ గెలిచింది. రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల జట్ల మధ్య జరిగిన పోరులో ఖమ్మం జిల్లా జట్టు విజయం సాధించింది.

- సెమీఫైనల్స్‌లో తలపడనున్న జట్లు : అంతర్రాష్ట్ర అండర్-14 క్రికెట్ టోర్నమెంట్‌లో గురువారం జరగబోయే సెమీఫైనల్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా జట్టు ఖమ్మం జట్టుతో తలపడనుంది. అలాగే హైదరాబాద్ జిల్లా జట్టు రంగారెడ్డి జిల్లా జట్టుతో తలపడను న్నాయి. ఈ రెండు మ్యాచ్‌లలో గెలిచిన జట్లు ఫైనల్స్ ఆడనున్నాయి.

కవితల పోటీల్లో వెన్నచెర్ల విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని దీపికకు కన్సోలేషన్ బహుమతిని అందజేస్తున్న రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 28 : మండల పరిధిలోని వెన్నచెర్ల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని దీపిక రాష్ట్ర స్థాయి కవితల పోటీల్లో ప్రతిభ కనబర్చింది. ఇటీవల హైదరాబాద్‌లో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రాష్ట్ర అటవీ, పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలనే అంశంపై కవితల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వెన్నచెర్ల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని దీపిక రాసిన కవితకు, గైడ్ టీచర్‌గా వ్యవహరించిన టి.రాజశేఖర్‌రావుకు కన్సోలేషన్ బహుమతి లభించింది. ఈ బహుమతిని రాష్ట్ర అటవీ పర్యావరణ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణి ప్రసాద్, వరంగల్ జిల్లా కలెక్టర్ స్మితపట్నాయక్, తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ మేరుపాక మహేష్‌లు కన్సోలేషన్ బహుమతిని అందజేశారు. కన్సోలేషన్ బహుమతి పొందిన విద్యార్థిని దీపికను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అభినందించారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు



మన్ననూరు గురుకులంలో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు

మన్ననూర్, ఫిబ్రవరి 28: అమ్రాబాద్ మండలం మన్ననూరులోని సాంఘిక సంక్షేమ బాలికలు, పీటీజీ గురుకులం బాలుర విద్యాలయాల్లో వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేర్) దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. వివిధ రకాల ఆకృతుల్లో తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి. విద్యార్థులు ప్రతి రోజు నేర్చుకున్న విజ్ఞానాన్ని ప్రదర్శనల రూపంలో ప్రదర్శించి, ప్రదర్శనల పనితీరు, సారాంశం ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో వివరించారు. సాంఘిక సంక్షేమ గురుకులంలో 40, పీటీజీలో 21 మంది విద్యార్థులు సైన్స్‌ఫేర్‌లో పాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ, పీటీజీ గురుకులాల ప్రిన్సిపాళ్లు రూపాదేవి, పద్మావతి, ఉపాధ్యాయ బృందం సరిత, సుజాత, అనిత, గీత, శ్రీనివాసులు, శశి కు మార్, నరేందర్,విజయ్‌కుమార్, జైపాల్, లింబ్యా నాయక్, ప్రసంగి పాల్గొన్నారు.

'అసంపూర్తి పనులను పూర్తి చేయాలి'

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 : కేఎల్‌ఐ అసంపూర్తి పనులు జూన్ 31వరకు పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలని ఆయా గ్రామాల రైతులు బండేల రామచంద్రారెడ్డి, కృష్ణగౌడ్, శ్యాంసుందర్‌లు కోరారు. కల్వకుర్తి పట్టణంలోని లయన్స్‌క్లబ్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కేఎల్‌ఐ సబ్ కెనాల్‌ను అసంపూర్తిగానే వదిలేయడంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కేఎల్‌ఐ డీ-82ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు రావాల్సిన భూనష్ట పరిహారాన్ని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతులు నరసింహారెడ్డి, కిరణ్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా అకాడమీ చైర్మన్‌కు శుభాకాంక్షలు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 28: తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా ఐజేయూ జర్నలిస్టుల యూనియన్ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మీడియా అకాడమీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ, హకీం కిషోర్, మొహమ్మద్ దర్వేష్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు కొండకింది మాధవరెడ్డి, నాయకులు వెంకటస్వామి, సుదర్శన్, సి.వెంకటస్వామి, దశరథం, విజేందర్‌రెడ్డి, విజయభాష్కర్, బంగారయ్య, శంకర్, కొండమోని భాస్కర్, సంబశివుడు, వెంకటేష్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

మండల వాసికి ఎంఫిల్‌లో బంగారు పతకం

కోడేరు, ఫిబ్రవరి 28 : నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన రహీంఖాద్రికి ఎంఫిల్‌లో బంగారు పతకాన్ని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ బహూకరించారని రహీంఖాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవంలో ప్రదానం చేశారని, విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బంగారు పతకం బహూకరించారన్నారు. జీఎస్ గబ్రియేల్ పర్యవేక్షణలో ఆధురే ముస్లిం కథలు, భాష శైలి విశ్లేషణ అనే అంశంపై పరిశోధన చేయడం జరిగిందన్నారు. ఈ పరిశోధనకు గాను బంగారు పతకం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రొఫెసర్లు పరిశోధన విద్యార్థులు, స్నేహితులు, విద్యావంతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రహీంఖాద్రి బంగారు పతకం రావడం సంతోషంగా ఉందని మండల ప్రజలు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

'హామీల అమలే ప్రభుత్వ లక్ష్యం'



సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలే సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మరో రెండు గ్యారెంటీల అమలు హర్షదాయకమని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్మిల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు గోపాల్, చంద్రకాంత్‌రెడ్డి, జమ్మిల శ్రీకాంత్, శేఖర్, సైదులుయాదవ్, ఆరీఫ్, పడకంటి వెంకటేశ్, దున్న సురేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ప్రజావాణికి వచ్చిన చెంచుల నిరాశ

- డీఎఫ్‌వో రోహిత్ గోపిడి ఢిల్లీ పర్యటనతో నిర్వహించని ప్రజావాణి

మన్ననూర్, ఫిబ్రవరి 28: ప్రతి బుధవారం ప్రజావాణి నిర్వహించి చెంచులతో సమస్యలతో కూడిన వినతి పత్రాలు తీసుకుంటామని, ఆపై సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గడిచిన బుధవారం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో రోహిత్ గోపిడి ప్రకటించారు. తమ సమస్యలను మన్ననూరు ఐటీడీఏ పీవోకు విన్నవిద్దామనే ఉద్దేశంతో భౌరాపూర్, మేడిమాల్కల, సంగిడి గుండాల పెంటల నుంచి పలువురు చెంచులు బుధవారం మన్ననూరు ఐటీడీఏ కార్యాలయానికి వచ్చారు. ఐటీడీఏకు ఇన్‌చార్జిగా ఉన్న డీఎఫ్‌వో రోహిత్ గోపిడి అటవీ శాఖ విధుల నిమిత్తం ఢిల్లీకి వెళ్లారని ఐటీడీఏ కార్యాలయ ఏవో తెలుపడంతో చెంచులు నిరాశకు లోనయ్యారు. తమకు రెగ్యులర్ పీవోను నియమిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని చెంచులు వాపోయారు. చేసేదేమీ లేక చెంచు పెంటలకు వెళ్లి పోయారు.

విద్యార్థులు శాస్త్రీయంగా రాణించాలి

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 : విద్యార్థులు శాస్త్రీయంగా ఎదగాలని కల్వకుర్తి సీఐ బి.నాగార్జున కోరారు. కల్వకుర్తి పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు తమ అద్భుత ఆలోచనలు ఉపయోగించి పలు రకాలైన ప్రాజెక్టులను రూపొందించారు. సైన్స్‌ఫెయిర్‌ను కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎంఈవో బాసునాయక్‌లు సందర్శించి విద్యార్థులు చేసిన ప్రయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఎల్‌ఐసీ జోనల్ మేనేజర్ హరిలాల్, ప్రిన్సిపాల్ రేణుధర్, ఉపాధ్యాయులు టాస్కిన్‌షా, యాదగిరి, తులసి, మమత, జరీనా, అంజనిరెడ్డి, నాగరాజులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఉపాధ్యాయులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 28 : భారతదేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందున 1987నుంచి జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించబడుతుందని కొల్లాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు విజయలక్ష్మీ, శోభారాణి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటుకల రామరాజుయాదవ్‌లు పేర్కొన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గోమతి పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్‌ఫేర్‌ను ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థులు తిలకించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. గోమతి పాఠశాలలో సైన్స్ ట్రైన్ ప్రాజెక్టును ప్రదర్శిస్తూ విద్యార్థులకు దానిపై అవగాహన కల్పించిన విద్యార్థినీ మాహీరాను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో పాటు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ మాట్లాడారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇటుకల రామరాజుయాదవ్ ఆధ్వర్యంలో సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సైన్స్‌పై క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ జ్యోత్స్న ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన ప్రదర్శనలను వాటి విశిష్టతను ప్రదర్శించి విశదీకరించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గోమతి పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, కరస్పాండెంట్ ధనుంజయగౌడ్ పాల్గొన్నారు.

నాటి సైన్స్ అధ్యాపకుల పాఠాలే విద్యార్థులకు స్ఫూర్తి

బల్మూరు: సైన్స్ విద్యా విధానాన్ని నాటి అధ్యాపకులు చేసిన కృషికి నేటి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని కొండనాగుల ఉమామహేశ్వరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్. రామచంద్రం బుధవారం అన్నారు. ప్రిన్సిపాల్ సీహెచ్. రామచంద్రం అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని కళాశాల విద్యార్థులు భౌతిక శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ ఆర్.వెంకటయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కే.అశోక్, జానుబాబు, డాక్టర్ దూప్‌సింగ్, డాక్టర్ లక్ష్మాగౌడ్, డాక్టర్ కృష్ణగోపాల్, బాలరాజు, గాయత్రి, మల్లేష్, కిరణ్‌గౌడ్, వెంకటస్వామి, నరసింహ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



గోమతి పాఠశాలలో సైన్స్ ట్రైన్‌ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న విద్యార్థినీ మాహీరా



కొండనాగుల డిగ్రీ కళాశాలలో సీవీరామన్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.రామచంద్రం

● తెలకపల్లి: మండల కేంద్రంలోని సిద్దార్థ మోడల్ స్కూల్‌లో ఘనంగా సైన్స్‌డే నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన రకరకాల ప్రదర్శనలు ప్రదర్శించారు. ఇందులో సోలార్ సిస్టమ్, వాటర్‌ఫిల్టర్, చంద్రయాన్-3, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఉపయోగించే పరికరం తదితర 64 ప్రదర్శనలు ప్రదర్శించారు. ఉత్తమమైన వాటికి బహుమతులు అందజేశారు. ఈ ప్రదర్శనను ఎంపీటీసీ సభ్యుడు రమేష్, అడ్మినిస్ట్రేటివ్ శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ ఎం.శివప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు అనూష, మల్లేష్, రాము, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

● ఉప్పునుంతల: జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని కంసానిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గణేష్, టీం మొదటి స్థానంలో నిలువగా, శివతేజ్ టీం ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి చంద్రశేఖర్ మాట్లాడారు. హెచ్‌ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు సరళ, అంబిక, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

● ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన, ఆవర్తన పట్టికలోని మూలకాల క్విజ్ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ప్రయోగశాలలోని వివిధ ఉపకరణాలను ప్రదర్శించి వాటికి సంబంధించినటువంటి విషయాలను వివరించారు. అనంతరం ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు క్లాస్ మట్ క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులు జగ్యా సమకూర్చిన బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు చెన్నయ్య, శివకుమార్, హబీబ్ ఉన్నిసా బేగం, పత్యా చంద్రశేఖర్, శ్రీనివాసరావు, యాదయ్య గౌడ్, జగ్యా, భరత్ కుమార్ పాల్గొన్నారు.

● తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస, ముగ్గుల, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రాజెక్టులు రూపొందించారు. జీహెచ్‌ఎం సత్యనారాయణశెట్టి, ఉపాధ్యాయులు అనిత, వెంకటేశ్వర్లు, అమరసింహారెడ్డి, గీతాంజలి, కిరణ్‌కుమార్‌లు పర్యవేక్షించి విద్యార్థులను సత్కరించి అభినందించారు.

● అమ్రాబాద్: జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధ వారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు శ్రీరామ్, కృష్ణయ్యలను పాధానోపాధ్యాయులు బాల కిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● అచ్చంపేటటౌన్: జాతీయ సైన్స్ వేడుకలు బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పాటు ప్రైవేటు పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా రోజువారీ జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల, కాకతీయ పాఠశాలతో పాటు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాలల ప్రిన్సిపల్స్ విజయ్‌కుమార్, సూర్యంలు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

దేశ ప్రజలు మోదీ నాయకత్వం కోరుకుంటున్నారు

- సిరిపూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సిరిపూర్ ఎమ్మెల్యే హరీష్‌బాబు

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 28: బీజేపీ రాష్ట్రంలో లేకుండా చేయడానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారని, దేశ ప్రజలు మోదీ నాయకత్వం కోరుకుంటున్నారని ఆదిలాబాద్ జిల్లా సిరిపూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 8నుంచి 12 సీట్లు గెలుస్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని ఆ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మూడు ఎకరాలలోపు వారికి రైతుబంధు వేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడు నెలలు పట్టిందని, పది ఎకరాలు ఉన్న వారికి ఎన్నినెలలు పడుతుందన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 8వ నిజాం అయితే రేవంత్ రెడ్డి 9వ నిజాం అని ఎద్దేవా చేశారు. సంకల్ప యాత్ర ప్రముఖ్ శ్రీవర్ధన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు మంగ్యానాయక్, మధుసూదన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మండీకారి బాలాజీ, గంగిశెట్టి నాగరాజు, రేణయ్య పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



వంగూరు మండలం తుమ్మలపల్లిలో స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

● వంగూరు, ఫిబ్రవరి 28: మండలంలోని తుమ్మలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. డీఈవోగా లోకేష్, ఎంఈవోగా ప్రదీప్, హెచ్‌ంగా లక్ష్మణ్‌లతో పాటు మరో పది మంది విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దస్రునాయక్, ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీధర్, మమత, లక్ష్మిబాయి, రఘుపతిరెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని గంత్రావుపల్లి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా బి.అనిత, కలెక్టర్‌గా నందిని, డీఎస్పీగా దీపిక, ఆర్‌జేడీగా లావణ్య, డీఈవోగా వంశీ, ఎంఈవోగా జి.వెంకటేశ్‌తో పాటు 30మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కటి విద్యా బోధన చేశారు. విద్యాబోధనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు శివుడు, పవన్‌జేన్, శేఖర్, ఉస్సేన్, కుర్మయ్య, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

● ఉప్పునుంతల: మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 23 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా సుమతి, మండల విద్యాధికారిగా గ్రాయతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా పూజ, ప్రధానోపాధ్యాయుడిగా భరత్ వ్యవహరించారు. పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసురెడ్డి, నరసింహరెడ్డి, వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

● కొల్లాపూర్: కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని రాణి ఇందిరాదేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమ్మానుయేల్ మాట్లాడారు. ఉత్తమ బోధన నైపుణ్యాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం, రాంజీ, కొండారెడ్డి, నిరంజన్, వెంకటకృష్ణ, కుసుమలత, కృష్ణప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

● కోడేరు: మండల పరిధిలోని ఎత్తం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో కొండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులై పాఠశాలను నిర్వహించి విద్యార్థులకు విద్యాబోధన చేశారు.

కలెక్టర్‌గా, జిల్లా విద్యాధికారిగా, ఎంఈవోగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా 16మంది విద్యార్థులు విధులు నిర్వహించారు. విద్యార్థులు ప్రతిభ ఆధారంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల, వి.బాలకిష్టయ్య తెలిపారు.

ఇంటర్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం

- హాజరైన 6,854 మంది విద్యార్థులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 28: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం సెకండ్ లాగ్వేజ్ పేపర్-1 పరీక్ష నిర్వహించగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,854 మంది విద్యార్థులు హాజరు కాగా 434 మంది గైర్హాజరయ్యారు. అందులో జనరల్ విద్యార్థులు 5,436 మంది హాజరు కాగా 312 మంది గైర్హజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌లో 1,418 మంది హాజరు కాగా 125 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా వ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా జిల్లా ఇంటర్ విద్యా నోడల్ అధికారి వెంకటరమణ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాలతో పాటు గీతాంజలి, శ్రీనివాస పద్మావతి కళాశాలలను సందర్శించి తనిఖీ చేశారు. మొదటి రోజు ఎలాంటి మాస్ కాపీయింగ్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు.

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానమే ప్రపంచ మార్పునకు శ్రీకారం



సైన్స్ రచయిత ప్రతాప్ కౌటిళ్యను సన్మానిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ సింగ్, నాగయ్య

బిజినేపల్లి, ఫిబ్రవరి 28: శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానమే ప్రపంచ మానవ జీవన శైలి మార్పు శ్రీకారమని రాష్ట్ర ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ సింగ్ అన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నత విద్య డైరెక్టర్ ఛాంబర్‌లో బుధవారం నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని పాలెం డిగ్రీ కళాశాల సీపీడీసీ మెంబర్ డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యను సన్మానించి మాట్లాడారు. భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడే సైన్స్ రచనలు చేసిన డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యను ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ నాగయ్యతో కలిసి పూలబొకేతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఆలిండియా రేడియోలో ప్రతాప్ కౌటిళ్య ఇచ్చిన సైన్స్ టాక్స్ విద్యార్థులను శాస్త్రవేత్తలుగా మారేందుకు ఆసక్తి కలిగించాయని కొనియాడారు.

- పాఠశాలల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు సైన్స్ ఆవిష్కృతను వివరించారు. నూతన ఆవిష్కరణలు జరగాలంటే సైన్స్ సబ్జెక్టుపై పూర్తి పరిజ్ఞానం సాధించాలని విద్యార్థులకు ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు వివరించారు.

విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన



ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 28: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ విద్యార్థులకు బుధవారం ఓటు నమోదు, ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడారు. ఓటు నమోదు కోసం స్థానిక తహసీల్దారు కార్యాలయం, బీఎల్‌వోలను సంప్రదించి ఫాం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్‌డీఏ డీపీఎంలు అరుణాదేవి, శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

● అమ్రాబాద్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఓటు నమోదు, వినియోగంపై విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా అధికారి శ్రీనివాసులు, టెక్నికల్ అధికారులు లక్ష్మయ్య మల్లయ్యతో పాటు అచ్చంపేట డీఎల్పీవో వెంకటయ్య ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యత పైన వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్, ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాధ, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

భూ వివాదంలో ఇరువురి ఘర్షణ : కేసు నమోదు

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 28: భూవివాద సమస్యలతో ఇరువురి మధ్య ఘర్షణ చేసుకొని ఒకరిపై ఒక్కరు బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని లింగోటం గ్రామానికి చెందిన కుంభం ప్రవీణ్‌ను అదే గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాస్ గౌడ్ కొట్టాడని అతనిపై ఫిర్యాదు చేశారు. కుంభం శ్రీనివాస్ గౌడ్‌ను కుంభం ప్రవీణ్ కొట్టాడని అతనిపై ఫిర్యాదు చేశారని ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగును అధిగమించాలి



తుమ్మలసూగురులో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న విద్యార్థిని, రైతులు

తాడూరు, ఫిబ్రవరి 28 : ప్రస్తుతం యాసంగిలో సాగు చేసే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు బెడద అధికంగా ఉంటుందని దాన్ని అధిగమించినట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం విద్యార్థులు, రైతులకు సూచిస్తున్నారు. బుధవారం మండలంలోని తుమ్మల సూగురు గ్రామంలో రావేఫ్ విద్యార్థులు రైతులకు సాగు చేస్తున్న పంటలపై సస్యరక్షణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలన్న అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. మొత్తంగా రావేఫ్ విద్యార్థులు గ్రామంలో ఉండి రైతులు సాగు చేస్తున్న పంటలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు.

'యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి'

వెల్దండ, ఫిబ్రవరి 28: విద్యను వ్యాపారంగా మారుస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్న మండలంలోని శాస్త్ర స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బుధవారం విద్యార్థి సంఘం నాయకులు ఎంఈవో శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ చెప్పడం లేదని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సంతోష్, గిరిజన విద్యార్థిసంఘం నాయకుడు మహేష్, మండల అధ్యక్షుడు రాహుల్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ, ఫిబ్రవరి 28: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఇసాక్‌హుసేన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మర్రిపల్లిలో ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలు ఉదయం 8 గంటలకే పనులవద్దకు వెళ్లాలని తిరిగి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటికి తిరిగి రావాలని ఉపాధి పనులకు ఒకరి బదులు మరొకరు వెళ్లకూడదని సూచించారు. అర్హత కలిగిన కూలీలు, జాబ్‌కార్డు లేని వారు పంచాయతీ కార్యదర్శుల వద్ద దరఖాస్తు చేసుకుంటే వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని చెప్పారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శులు రవిశంకర్, గణేష్ తదితరులున్నారు.

పల్స్ పోలియోపై అవగాహన సదస్సు

ఊర్కొండ, ఫిబ్రవరి 28: మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాలుగు ఆరోగ్య ఉప కేంద్రాలకు సంబంధించిన 0-5 సంవత్సరాల లోపు చిన్నారులు సుమారుగా 5070 మంది ఉన్నారన్నారు. ఆదివారం మార్చి 3న చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని చిన్నారుల తల్లిదండ్రులు సహకరించాలని వారు కోరారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. కల్వకుర్తి డివిజన్ ఆరోగ్య విద్యా బోధకులు నటరాజ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ, మండల వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షకులు ప్రసాద్ వైద్య సిబ్బంది, ఆశ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరగిరిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

కొల్లాపూర్, ఫిబ్రవరి 28 : కొల్లాపూర్ మండల పరిధిలోని అమరగిరి గ్రామంలో పాలమూరు పీజీ యూనివర్సిటీ కొల్లాపూర్ విద్యార్థులు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం అమరగిరి గ్రామంలో ఏడు రోజుల పాటు నిర్వహించే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు బుధవారం పీజీ సెంటర్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ చైర్మన్ డాక్టర్ మార్క్‌పోలో నియత్ ప్రారంభించారు. విద్యార్థులు అమరగిరి గ్రామంలో ఉన్న ఆదివాసీలకు అనేక విషయాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ అమృత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి జి.సంతోష్‌కుమార్, ప్రాథమిక ఉన్నత పాఠశాల అధ్యాపకుడు సతీష్, పంచాయతీ సెక్రటరీ బుచ్చన్న, మాజీ సర్పంచ్ నిరంజన్, బీజేపీ యువజన సంఘం నాయకులు భరత్, పీజీ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిపాల్గొన్నారు.

ఘనంగా ఆర్టీసీ డిపో ఆవిర్భావ దినోత్సవం

కొల్లాపూర్, ఫిబ్రవరి 28 : కొల్లాపూర్ ఆర్టీసీ డిపో ఏర్పాటై నేటికీ పది సంవత్సరాలు పూర్తి కావడంతో డిపోలో పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఉమాశంకర్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి ఉద్యోగస్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఎఫ్ యాదయ్య, కార్యాలయ డిప్యూటీ సూపరింటెండెంట్ నజీర్, ప్రభాకర్, సూపర్‌వైజర్లు, గ్యారేజీ, ట్రాఫిక్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

మహిళా సంఘం సభ్యురాలు లక్షాధికారి కావాలి

తెలకపల్లి, ఫిబ్రవరి 28 : ప్రతీ మహిళా సంఘం సభ్యురాలు లక్షాధికారి కా వాలని డీఆర్‌డీవో లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల మహిళా సమా ఖ్య తెలకపల్లి గ్రామ సంఘం అసిస్టెంట్లు వీవోఏలకు లక్పతి దీదీ దీనిపై శిక్షణ కార్యక్రమం రెండు రోజులు బుధవారం, గురువారం నిర్వహణలో భాగంగా శిక్షకులు డీపీఎం నరసింహులు, ఎల్‌హెచ్ ఏపీఎం సహదేవులు శిక్షణనిచ్చారు. ఏబీఎస్ నిరంజన్, సీసీలు నరసింహ, నిరంజన్, సుగుణయ్య, సుజాత, వీవోఏలు ఖాజా బీ, విజయ, అరుంధతి, మల్లేష్, సుధా, నాగలక్ష్మీ, గిరిజ, జగదీశ్, భార్గవి, మహాలక్ష్మీ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 28: రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోవర్దన్ బుధవారం తెలిపారు. వివరాల ప్రకారం.. మంతటి నుంచి నాగర్‌కర్నూల్ ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా దేశిటిక్యాల గ్రామ సమీపంలో పట్టుకొని పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

హత్య కేసులో ముగ్గురి అరెస్టు

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 28: తమ్ముడు ఆంజనేయులును చంపిన సంఘటనలో అన్న సత్తయ్య, వదిన గౌరమ్మ, అన్న కుమారుడు మహేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. తిమ్మాజిపేట మండలం పల్లగిరి గ్రామానికి చెందిన ఆంజనేయులు, సత్తయ్య అన్నదమ్ములు. ఉమ్మడి కుటుంబంలో ఉన్న మంచం విషయంలో గొడవ పడడంతో క్షణికావేశానికి గురైన అన్న కుటుంబం ఆంజనేయులుపై ఇనుప రాడు, గొడ్డలితో దాడి చేయడంతో ఆయన మృతి చెందాడు. మృతుని భార్య సత్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

వంగూరు, ఫిబ్రవరి 28: పాడిరైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని హెరిటేజ్ జోనల్ అధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని రంగాపూర్‌లో 10 మంది పాడి రైతులకు రుణాలు రూ. 10 లక్షల చెక్కులను అందజేశారు. సర్వోత్తంరెడ్డి, వెంకటయ్య, సంతోష్‌గౌడ్, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.